బండారు ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

మాజీ ఎమ్మెల్యే చిట్టెంకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నాయకులు

ఊట్కూర్, జనవరి 20 : ఫిబ్రవరి 2, 3వ తేదీల్లో మండలకేంద్రంలో నిర్వహించే బీరలింగేశ్వర స్వామి బండారు ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ డ్డికి సోమవారం మాజీ ఎంపీటీసీ గోవిందప్ప ఆధ్వర్యంలో కురుమ యాదవ సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కురుమల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ఉత్సవ వేడుకలకు హాజరవుతానని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి, తరుణ్, నర్సింహా డ్డి, ఆశప్ప, రామప్ప పాల్గొన్నారు.

పేదలకు గూడు ఉండాలన్నదే ధ్యేయం

● పేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి ● ఇందిరమ్మ నమునా ఇంటికి భూమిపూజ

ఇందిరమ్మ నమునా ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

మరికల్, జనవరి 20: రాష్ట్రంలో గూడు లేని వారు ఉండాకుడదనే ఉద్దేశంతోనే నిరు పేదలకు గూడు సౌకర్యం కల్పించేందుకు సీఎం రేవంత్ డ్డి ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని ప్రవేశ పెట్టారని పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా డ్డి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నమూనా ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేదలకు ఇంటి నిర్మాణం, రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు మంగళవారం నుంచి నిర్వహిలచే గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, విడతలవారీగా వాటిని లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షల ఆర్థికసాయం చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన కుమ్మరి రంగన్న, శకీరప్ప, గుండె రఘు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. గుండె రఘు కుటుంబ సభ్యులకు రూ.లక్ష, మాత మాణికేశ్వరి ఆలయంలో నందివిగ్రహ ప్రతిష్ఠాపనకు రూ.లక్షా10వేలను అంద జేశారు. కార్యక్రమంలో నాయకులు సూర్యమోహన్, వీరన్న, హరీశ్, రామన్‌గౌడ్, కృష్ణయ్య, వినితమ్మ, తాసీల్దార్ అనిల్‌కుమార్, ఎంపీడీవో కొండన్న పాల్గొన్నారు.

ధన్వాడ మండల కేంద్రంలో..

ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి కేజీబీవీ వద్ద మురుగు కాల్వ నిర్మాణ పనులు, ఇందిరమ్మ నమునా ఇంటి నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే ప్రైవేట్ భవనంలో నూతన డిగ్రీ కళాశాలను ప్రారంభించారు. అలాగే యువకులు నిర్వహిలచిన ధన్వాడ ప్రీమియర్ లీగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నరహరి, శ్రీనివాస్ డ్డి, నిరంజన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రతిభ కనబరిచాలి

● జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

మాట్లాడుతున్న డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్

మహబూబ్‌నగర్, జనవరి 20: నిత్యం శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేసే పోలీసు సిబ్బంది క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో తెలంగాణ పోలీసు గేమ్స్, స్పోర్ట్స్ మీట్ 2024 – 25కు జోగులాంబ జోన్ తరపున ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్పీ జానకి, ఏఎస్పీ రాములు, ఏఆర్ ఏఎస్పీ సురేశ్‌కుమార్, నారాయణపేట ఏఆర్ ఏఎస్పీ రియాజ్ ఉల్‌హక్, పోలీసు క్రీడాకారులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

నవాబ్‌పేట, జనవరి 20: ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్‌నాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానను సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలోని రికార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులు, బాలింతలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. దవాఖానకు వచ్చే రోగులకు ఎప్పటికప్పుడు మందులు అందజేయాలన్నారు. ఓపీ పేషెంట్ల సంఖ్య పెంచాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది రాఘవేందర్, శరత్‌లింగం, భవాని సింగ్, భాగ్య, కవిత, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మందుల కొరత లేకుండా చూసుకోవాలి

నారాయణపేట టౌన్, జనవరి 20: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూడాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి పీహెచ్‌సీల వైద్యాధికారులకు సూచించారు. సోమవారం పట్టణ శివారులోని డీఎం హెచ్‌వో కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఫార్మాసిస్టులకు మందుల సరఫరాపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఫార్మాసిస్టు మూడు నెలలు ముందుగానే అవసరమైన మందుల కోసం కావాల్సిన ఇండెంట్‌ను ఆన్ లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. వచ్చిన మందులు సరిచూసుకొని పీహెచ్‌సీ, సబ్ సెంటర్, రోగులకు అందించే బాధ్యత ఫార్మాసిస్టులపై ఉందన్నారు. గడువు తేదీకి మూడు నెలల ముందు ఎన్ని మందులు ఉన్నాయో చూసుకొని వాటిని మొదటగా ఖర్చు చేయాలన్నారు. ప్రతి రోగికి మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు శైలజ, సాయిరాం, రాఘవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆశకార్యకర్తల మహాపాదయాత్ర

వినతిపత్రం అందజేస్తున్న ఆశ యూనియన్ సభ్యురాళ్లు

నారాయణపేట టౌన్, జనవరి 20: ఆశ కార్యకర్తలకు ఫిక్స్డ్ వేతనం రూ.18వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండలంలోని అప్పక్‌పల్లి నుంచి కలెక్టరేట్ వరకు మహాపాదయాత్ర ఉంటుందని యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రాం విఠెడ్డి, బాల్‌రాం పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పీపీ యూనిట్‌లో సూపర్ వైజర్ తబితారాణి, డీఎం హెచ్‌వో కార్యాలయంలో అధికారికి ఆశ కార్యకర్తలు వినతిపత్రం అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లాలోని ఆశ కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ సభ్యులు శ్రీదేవి, రేణుక, విజయలక్ష్మి, మమత, నర్సమ్మ, రమాదేవి, భాగ్యమ్మ, నర్మద, రషీద తదితరులు పాల్గొన్నారు.

పరిష్కారం అంతంతమాత్రం!

● ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు
● అర్జీలను స్వీకరించిన కలెక్టర్ విజయేందిరబోయి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 20: మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ప్రజావాణి) కార్యక్రమానికి జనం పోటెత్తారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బాధితులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. వ్యక్తిగత సమస్యలతోపాటు సామాజిక సమస్యలపై మొత్తం 85 అర్జీలు అందించారు. కలెక్టర్ విజయేందిర బోయి వినతులు స్వీకరించారు. ప్రజాసమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు తమ సమస్యలకు పరిష్కారం చూపడంలో అధికారుల స్పందన అంతంత మాత్రంగానే ఉందని వాపోయారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

నేనుండగానే రెండో భార్యపేరిట విరాసత్

నా భర్త (అంగడయ్య) చని పోయారు. ఆయన పేరిట ఉన్న భూమిని మొదటి భార్యను (నేనుండగానే) తాసీల్దారు కార్యాలయ అధికారులు రెండో భార్య పేరిట భూమి విరాసత్ చేశారు. ఈ విషయంపై గతేడాది ఫిబ్రవరి 12న నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. మొత్తం నాలుగు ఎకరాల భూమి ఉండగా.. రెండో భార్య పిల్లల పెళ్లిళ్లు రెండెకరాలు అమ్మేశారు. ప్రస్తుతం ఉన్న రెండెరాలలో ఇద్దరికీ సమానంగా ఇవ్వాలని కోరుతున్నా. నాకు నా పిల్లలకు న్యాయం చేయాలి.

- వెంకటమ్మ, రాంచంద్రాపూర్

ఫారెస్టు అధికారులు మా పొట్టగొడుతుండ్రు

మా తాతముత్తాతల కాలం నుంచి రాళ్లు, రప్పలు, చెట్లు, పుట్టలతో ఉన్న భూమిని చదును చేసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాం. ఇప్పుడు ఫారెస్టు అధికారులు ఆ భూమి అట అటవీ శాఖ అధీనంలోకి తీసుకుని మమ్ములను వెళ్లగొడుతున్నారు. 25 దళిత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉంది. ఎనుగొండ శివారు సర్వే నెం.432/2, 488లో ఉన్న 20గుంటల భూమిలో మాదిగలు వ్యవసాయం చేసుకుంటేదుకు అనుమతిస్తూ పట్టాలు మంజూరు చేయాలి.

- ఏనుగొండ గ్రామ దళితులు

కారుణ్య మరణానికి అనుమతించాలి

మా నాన్న 40ఏళ్లుగా సీలింగ్ భూమిని సాగుచేశారు. మరణానంతరం నేను మా కుటుంబం సాగు చేస్తూ వస్తున్నాం.. ఈ మధ్య కొందరు వ్యక్తులు మాకు తెలియకుండానే ఆ భూమిని ఒకరిపేరిట మరొకరు పట్టా చేసుకున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే రాజీ పడమని లేకుంటే చంపుతామని నన్ను, నాకుటుంబాన్ని వేధిస్తున్నారు. వారి నుంచి ప్రాణహాని ఉంది. నాపై దయ ఉంచి వారిపై చర్య తీసుకొని న్యాయం చేయాలని, లేదంటే మాకు కారుణ్య మరణానికి అనుమతించాలని వేడుకుంటున్నా.

- ఈర్లపల్లి ఆంజనేయులు, కుర్వపల్లి, జడ్చర్ల మండలం

డీఎస్సీ నోటిఫికేషన్‌లో న్యాయం చేయాలి

గత డీఎస్సీలో తక్కువ స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులను మహబూబ్‌నగర్ జిల్లాలో భర్తీ చేయడంతో ఉపాధ్యాయ అర్హత అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. రాబోయే డీఎస్సీ నోటిఫికేషన్‌లో పూర్తిస్థాయిలో ఖాళీలు భర్తీ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలి.

- డీఎస్సీ జిల్లా అభ్యర్థులు

మాదకద్రవ్యాలను పకడ్బందీగా నిషేధించాలి

● పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

నార్కోటిక్ డ్రగ్స్‌పై సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, జనవరి 20: జిల్లాలో మాదకద్రవ్యాలను పక్కాగా నిషేధించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో మాదకద్రవ్యాల నిషేధంపై అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని, విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తల నెలవారి సమావేశాల్లో డ్రగ్స్ నిషేధంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ.. గతంతో పోలిస్తే డ్రగ్స్ కేసులు తక్కువయ్యాయని, టాస్క్‌ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్‌పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఘనంగా నిర్వహించాలి

జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో మాట్లాడుతూ.. పట్టణంలోని పరేడ్ మైదానంలో గణతంత్ర ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పోలీసుల గౌరవ వందనం, పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు, అవార్డులకు ఈనెల 22వరకు పేర్లు పంపాలన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి 25 అర్జీలు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.

నేటినుంచి గ్రామసభల నిర్వహణ

ఈనెల 21నుంచి 24వరకు గ్రామసభల నిర్వహణకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు. అర్హులందరికీ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో అభ్యంతరాలు స్వీకరిస్తామని, అర్హుల జాబితా గ్రామాలవారీగా సిద్ధం చేసిన తర్వాత నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఆయా సమావేశాల్లో అదనపు కలెక్టర్ బెన్‌షాలం, ఏవో జయసుధ, ఆర్డీవో రాంచందర్, ఆర్టీవో మేఘాగాంధీ, డీఐఈవో సుదర్శన్ పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందేలా చూడాలి

ఊట్కూర్, జనవరి 20: అర్హులకు పథకాలు అందించేందుకు గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం ఎంపీడీవో ధనుంజయగౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోల సమీక్షా సమావేశానికి హాజరై పలు సూచనలు చేశారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతోందని స్పష్టం చేశారు. గ్రామ సభల ద్వారా రేషన్ కార్డు లేని వారితో దరఖాస్తులు స్వీకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రవి, ఎంపీవో నర్సింహా రాజు, ఏవో గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

వెల్లువెత్తిన దరఖాస్తులు

అర్జీదారులకు దరఖాస్తు రసీదు ఇస్తున్న సిబ్బంది

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 20: ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం మహబూబ్‌నగర్ అర్బన్ మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారు మరోదఫా దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు జిల్లాలో 20వేలకు పైగా దరఖాస్తులు రాగా.. రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులకు 48వేల దరఖాస్తులు, కొత్తగా 14వేల దరఖాస్తులు అందాయి.

విద్యాశాఖ ఏడీగా అనురాధ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 20: మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా కేపీ.అనురాధ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఏడీగా పనిచేసిన అనసూయ హైదరాబాద్ ఆర్జేడీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ డుడీఈవో కార్యాలయ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదోన్నతిపై పాలమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా విద్యాశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఆమెకు పుష్ప గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి

ధన్వాడ, జనవరి 20: మండలంలోని మందిపల్లిలో సోమవారం రామాలయం శుభ్రం చేస్తుండగా.. ప్రమాదవశాత్తు వ్యక్తి కిందపడి మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నది. రామాలయం నిర్మించి ఈనెల 22కు ఏడాది పూర్తి కావస్తున్న సందర్భంగా సోమవారం ఆలయాన్ని శుద్ధి చేస్తుండగా.. గ్రామానికి చెందిన వెంకటయ్య(45) ప్రమాదవశాత్తు గుడి పైనుంచి కిందపడ్డాడు. స్థానికులు దవాఖానకు తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విషయమై పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ధన్వాడ పోలీసులు తెలిపారు. వెంకటయ్యకు భార్య తోపాటు ఇద్దరు కూతుళ్లున్నారు.

విద్యుదాఘాతంతో జీపీ కార్మికుడు..

మాగనూరు, జనవరి 20 : చార్జింగ్ పెడుతూ విద్యుదాఘాతానికి గురై ఓ జీపీ కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని నేరడగంలో సోమవారం చోటుచేసుకున్నది. ఏఎస్సై మనన్ కథనం మేరకు నేరడగం గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న సాయిలు (40) సోమవారం ఉదయం 4 గంటల సమయంలో ఇంట్లో చార్జింగ్ పెడుతూ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడి భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.

మరికల్ బస్టాండ్‌లో చోరీ

మరికల్, జనవరి 20: మరికల్ బస్టాండ్‌లో రూ.లక్ష చోరీకి గురైన ఘటన సోమవారం చోటుచేసుకున్నది. వివరాలు ఇలా.. మక్తల్ మండలంలోని మంతన్‌గోడ్‌కు చెందిన రాంచంద్రయ్య రూ.లక్ష తీసుకొని నారాయణపేట మండలంలోని కొలంపల్లికి వెళ్తేందుకు మరికల్ బస్‌స్టాండ్‌లో బస్సు ఎక్కేందుకు వెళ్లగా జేబులో ఉన్న రూ.లక్ష చోరీకి గురయ్యాయని.. జేబులో డబ్బులు పోయిన విషయం తెలుసుకొని వెంటనే మరికల్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు రాంచంద్రయ్య తెలిపారు.

జక్లేర్‌ను మండలం చేయాలి

మక్తల్, జనవరి 20 : మక్తల్ మండలంలో అతిపెద్ద గ్రామమైనటువంటి జక్లేర్‌ను మండలం చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం సోమవారం అంద జేశినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ రహదారికి అనుకొని ఉన్న జక్లేర్ మండలం ఏర్పాటుకు అన్ని విధాలుగా అనుకూలమైనదని, పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సాధన సమితి సభ్యులు బాల్‌రెడ్డి, మాధవరావు, లింగాడ్డి, అనంతడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్‌లో జిల్లాకు కాంస్యం

కాంస్య పతకం అదుకుంటున్న జిల్లా జట్టు

మహబూబ్‌నగర్ అర్బన్, జనవరి 20: కరీంనగర్ జిల్లాలో ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 46వ జూనియర్ అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాలమూర్ జిల్లా బాలుర జట్టు కాంస్య పతకం సాధించింది. ఆదిలాబాద్ జట్టుపై 18–24 తేడాతో జిల్లా జట్టు మెరుగైన ప్రతిభ కనబర్చి కాంస్య పతకాని కైవసం చేసుకున్నది. ఈ సందర్భంగా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా జట్టు మేనేజర్ ఉమాశంకర్, జిల్లా అధ్యక్షుడు సయ్యద్ తఖీ యోద్దిన్, ప్రధాన కార్యదర్శి శంకర్‌నాయక్, కోచ్ అభిలాశ్ అభినందించారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల),జనవరి 20: కౌకుంట్ల మండలంలోని పుట్టపల్లికి చెందిన పాలెం లక్ష్మమ్మ సోమవారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలిసిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చందు గౌడ్‌మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పుట్టపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు జహంగీర్, కుర్వరవి, బీచుపల్లి, ఊషన్న, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు కిందపడి మహిళ మృతి

నారాయణపేట రూరల్, జనవరి 20: మండలంలోని సింగారం చౌరస్తాలో సోమవారం సాయంత్రం ఆర్టీసీ అద్దె బస్సు కిందపడి మహిళ మృతిచెందిన ఘటన చోటుచేసుకున్నది. దామరగిద్ద మండలం వత్తు గుడ్లకు చెందిన మణెమ్మ(35) అక్క కొడుకును సింగారం చౌరస్తా సమీపంలోని హాస్టల్‌లో విడిచి పెట్టి నడుచుకుంటూ సింగారం చౌరస్తాకు వచ్చింది. కర్నూల్ నుంచి పేటకు వెళ్తున్న బస్సు ఎక్కేందుకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు బస్సు ముందు టైర్ కిందపడింది. మణెమ్మపై నుంచి బస్సు వెళ్లడంతో తల భాగం చిట్లి పోయి అక్కడిక్కడే మృతిచెందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని దవాఖానకు తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

పాఠశాలకు సంబంధించిన షెట్టర్లకు తాళాలు

మహ్మదాబాద్, జనవరి 20 : మండలకేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన షెట్టర్లను 20 ఏండ్ల కిందట నిర్మించి వ్యాపార నిమిత్తం వాటిని అద్దెకు ఇచ్చి వచ్చిన అద్దెను పాఠశాల అభివృద్ధికి ఉపయోగించేవారు. 20 ఏండ్లుగా కొంత మంది వ్యాపారస్తులు పాఠశాల షెట్టర్లలో వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహ్మదాబాద్ కొత్త మండలం ఏర్పడడంతో మండల కేంద్రంలో వ్యాపార లావాదేవీలు అధికమయ్యాయి. దీనికి తోడు మండల కేంద్రంలో నిరుద్యోగులు అధికంగా ఉండడంతో యువత వ్యాపారాల వైపు మగ్గు చూపుతున్నారు. ప్రభుత్వ పాఠశాల షెట్టర్లలో వ్యాపారం చేసుకునేందుకు తమకు కూడా అవకాశం ఇవ్వాలని పాఠశాల హెచ్ఎం, ఎంఈవో, డీఈవో తోపాటు జిల్లా అధికారులను ఆశ్రయించగా సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల విద్యాధికారి రాజునాయక్, ఇన్‌చార్జి హెచ్ఎం పాండురంగాడ్డి ఆధ్వర్యంలో వ్యాపారులతో మాట్లాడి షెట్టర్లు ఖాళీ చేసేందుకు పోలీస్ ప్రొటెక్షన్‌తో వెళ్లి షెట్టర్లకు తాళాలు వేయించారు. 20 ఏండ్లుగా వ్యాపారంలో స్థిరపడి ఇప్పుడు ఖాళీ చేయమంటే ఎలా అని వ్యాపారుస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధిక సీట్లు కేటాయించాలి

నారాయణపేట టౌన్, జనవరి 20: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అధిక సంఖ్యలో సీట్లు కేటాయించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర సభ్యుడు శివముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ ప్రజా చైతన్య బస్సు యాత్ర సోమవారం జిల్లా కేంద్రానికి చేరింది. బస్సుయాత్రకు ముదిరాజ్ సంఘం నాయకులు ఘనస్వాగతం పలికి అనంతరం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ముదిరాజ్‌లు కీలక పాత్ర పోషించారన్నారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలోకి మార్చక పోవడంతో ఆర్థిక నష్టాలు, రాజకీయ, సామాజిక వెనుకబాటు తనం ఏర్పడిందన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, కార్తీక్, వినోద్, గోవింద్, బస్సు యాత్ర సభ్యులు బ్రహ్మం, సాయికిరణ్, మహేశ్‌బాబు, దశరథం, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

రెగ్యులర్‌లోకి కన్వర్షన్ చేయాలి

నారాయణపేట టౌన్, జనవరి 20: విద్యుత్ సంస్థల్లో 18 ఏండ్లుగా పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలను బట్టి రెగ్యులర్ పోస్టుల్లోకి కన్వర్షన్(మార్పిడి) చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రాం విఠెడ్డి, బాల్‌రాం డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎస్ఈ కార్యాలయం వద్ద టీవీఎస్ జేఏసీ ఆధ్వర్యంలో ఆర్టిజన్ కార్మికులు చేపడుతున్న రిలే దీక్షలకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేసి ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాల